మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :81 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 18-08-2024 పేజీలు :4 వెల : 2రూ


# తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

- ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీ లు
- అథ్లెట్లకు శిక్షణలో కొరియన్ స్పోర్ట్స్ యూనివర్శిటీ సహకారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాలోచనలు

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ(ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్ లో దీన్ని ఏర్పాటు చేస్తారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇందులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ స్పోర్ట్స్ హబ్ లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తారు.

కొత్త గా స్థాపించిన స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ" అనే పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనువైన స్థలంగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంపస్ ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని ని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ గా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే కావడం గమనార్హం. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటన లో కలిసి అభినందించారు. భవిష్యత్ ఒలింపిక్ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో పాలిటిక్స్ పీక్స్‌కి చేరాయి. అధికార, ప్రతిపక్ష నేతలు.. ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు. మాటలతోనే డైనమైట్లు పేల్చుతున్నారు.. రోజుకో ఇష్యూ మీద ఫుల్‌గా ఫైట్ చేయడమే కాదు%ొ% సవాళ్లు, ప్రతిసవాళ్లతో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఇక లేటెస్ట్‌గా రుణమాఫీ అంశం రాజకీయ రణరంగానికి దారి తీసింది. మాటలనే తూటాలుగా చేసి%ొ% ఒకరిపై మరొకరు విరుచుకుపడుతున్నారు. 2 లక్షల రుణమాఫీ అవ్వగానే%ొ% సీఎం రేవంత్‌రెడ్డి తనదైన స్టైల్‌లో బీఆర్ఎస్‌పై ఫైర్ అయ్యారు.. మాజీ మంత్రి హరీశ్ రావు టార్గెట్ గా సవాల్ చేశారు.. ఆగస్ట్ 15లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పిన హరీశ్ రావు.. ఇచ్చిన మాట ప్రకారం క్షమాపణ చెప్పి మరీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే.. హరీష్ రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు.. రుణమాఫీపై తాను చర్చకు రెడీ అని.. ప్లేస్, డేట్, టైమ్.. రేవంత్ రెడ్డి చెప్పాలి.. అంటూ హరీష్‌రావు సవాల్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికి వచ్చేందుకైనా తాను సిద్ధమని.. రైతులందరికీ రుణమాఫీ జరిగిందని

2లో

## పోడు పట్టాల సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయం



**నమస్తే హైదరాబాద్ :** పోడు పట్టాల సమస్యలను త్వరగా పరిష్కరించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సత్వరం క్షేత్రస్థాయిలో పర్యటించి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అర్హులకు పోడు పట్టాలివ్వాలని.. పట్టాలిచ్చేందుకు అర్హత సాధించని వారికి కారణాలు చెప్పి దరఖాస్తులను క్లియర్ చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.పోడు పట్టాల సమస్యలు, పోడు భూముల సమస్యల పై మంత్రులు కొండా సురేఖ, సీతక్క సచివాలయంలో శనివారం రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏజెన్సీ ప్రాంత ఎంఎల్ఏలు, పలువురు మైదాన ప్రాంత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అటవీ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు, డీఎఫ్ఓ లు, ఐటిడిఏ పీఓలు పాల్గొన్నారు. పోడు పట్టాల కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా క్లియర్ చేసే విధి విధానాల పై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క..అటవీ శాఖ, గిరిజన శాఖ మరింత సమన్వయంతో పనిచేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పోడు పట్టాల కోసం దరఖాస్తుదారులను పదే పదే తిప్పుకోవడం సరికాదని చెప్పారు. పోడు పట్టాలు ఇచ్చేందుకు అర్హత లేకపోతే అదే విషయాన్ని దరఖాస్తుదారులకు వివరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీలు, అటవీ శాఖ సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణాన్ని నివారించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా అడవులు నరకకుండా ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. అడవుల్లో పండ్ల మొక్కలను పెంచి స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా.. అడవుల అందరికీ వేతనం నివారించవచ్చు అన్నారు. అడవుల నరికివేతకు అడవి బిడ్డలే కారణమన్న అభిప్రాయాన్ని మార్చుకోవాలన్నారు.

2లో

## కోల్‌కతా డాక్టర్ మర్డర్ కేస్..


### సీఎం మమతా రాజీనామా చేయాలంటూ డిమాండ్.!




**నమస్తే హైదరాబాద్ :** కోల్‌కతా లేడీ డాక్టర్ అత్యాచారం, హత్య వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. కోల్‌కతాలో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. పోలీసులు అసలైన నిందితులను తప్పించే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. లేడీ డాక్టర్ హత్య వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. గ్యాంగ్‌రేప్ జరిగిందన్న విషయంపై అవాస్తవమని కోల్‌కతా పోలీసులు చెబుతున్నారు. పోస్ట్‌మార్టమ్ నివేదికలో ఈవిషయాన్ని ఎక్కడ ప్రస్తావించలేదని స్పష్టం చేస్తున్నారు.ఈ ఘటనపై 24 గంటల విధుల బహిష్కరణకు పిలుపునిచ్చిన %×మీూ -% ప్రధానంగా ఐదు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచింది. ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యుల పని పరిస్థితులు, వారి జీవన విధానంపై సమగ్ర పరిశీలన జరిపాలని %×మీూ% కోరుతోంది. 36 గంటల డ్యూటీ షిఫ్ట్ విధానం మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని %×మీూ% డిమాండ్ చేస్తోంది. హాస్పిటల్ ప్రొటెక్షన్ బిల్లు 2019లో సవరణలు చేస్తే 25 రాష్ట్రాల్లోని చట్టాలన్నీ బలోపేతమవుతాయన్నది %×మీూ% డిమాండ్లలో రెండోది. కొవిడ్ సమయంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ తరహాలో తీసుకురావడం ప్రస్తుతమున్న పరిస్థితులకు తగినట్టుగా ఉంటుందని %×మీూ% అంటోంది. %=+% కర్ ఆస్పత్రిలో ఆగస్టు 14న జరిగిన విధ్వంసంపై నిర్దేశిత గడువు విధించి సునిశిత దర్యాప్తు జరపాలని %×మీూ% డిమాండ్ చేస్తోంది.బాధిత డాక్టరు కుటుంబానికి న్యాయం కల్పించాలని కోరుతోంది. ఎయిర్‌పోర్టు తరహాలో ఆస్పత్రుల్లో సెక్యూరిటీ ఉండాలన్నది %×మీూ% నాలుగో డిమాండ్. సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది మోహరింపు వంటివి జరగాలని కోరుతోంది. తప్పనిసరి సెక్యూరిటీ ఏర్పాట్లతో ఆస్పత్రులను ముందు సేఫ్ జోన్‌గా ప్రకటించాలని %×మీూ% డిమాండ్ చేస్తోంది. కోల్‌కతా ఘటనలో చనిపోయిన డాక్టర్ కుటుంబానికి గౌరవప్రదమైన పరిహారం చెల్లించాలన్నది %×మీూ% ఐదో డిమాండ్. డాక్టర్ల ఆందోళనపై కేంద్రం స్పందించింది. ఆస్పత్రుల్లో డాక్టర్ల భద్రపై కమిటీ వేస్తామని హామీ ఇచ్చింది. డాక్టర్లు వెంటనే ఆందోళన విరమంచి విధులకు హాజరుకావాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది.

## స్కిల్ యూనివర్సిటీలో దసరా నుంచి ఆరు కోర్సులు

### సీఎస్ శాంతికుమారి



**నమస్తే హైదరాబాద్ :** కొత్త ప్రారంభించిన స్కిల్ యూనివర్సిటీలో పలు రంగాల కోర్సులను దసరా నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. యూనివర్సిటీలో దాదాపు 20 కోర్సులను నిర్వహించాలని గుర్తించామని.. ఇందులో విజయదశమి నుంచి ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభించినట్లు చెప్పారు. యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై శనివారం సీఎస్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారని.. పనులు ముగిసేంత వరకు తాత్కాలిక భవనంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

# 71,109 మంది రైతులకు రుణమాఫీ

**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఆగస్టు 15తో రుణమాఫీ పథకం అమలు చేసింది. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలే ప్రతిబంధకాలుగా మారి పలువురు రైతులు రుణమాఫీని పొందలేక పోయామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్డీతో సహా రెండు లక్షలు దాటిన రుణాలను బ్యాంకు అధికారులు మాఫీ జాబితాలో చేర్చక పోవడంతో వారికి కూడా రుణమాఫీ కాలేదని విమర్శలు వస్తున్నాయి.

**మూడు దశల్లో..**

జిల్లాలో మూడు దశల్లో పూర్తిచేసిన రుణమాఫీ పథకం కింద 71,109 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. ఈ రైతులు 546.36 కోట్ల రూపాయల రుణమాఫీ పొందారు. జూలై 18న ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టగా తొలి విడతలో 38,897 మంది రైతులకు 201 కోట్ల 45 లక్షల 61, 235 రూపాయలు, రెండో విడత జూలై

2లో



# రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్..

నిరూపించాలని సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. రుణమాఫీ చేశామని అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎంత మందికి రుణమాఫీ చేయాలో చెప్పాలని సూచించారు. రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ మాటతప్పారని హరీష్ రావు అన్నారు. ఆ పాపం రాష్ట్ర ప్రజలకు తగలకుండా ఉండేందుకు తాను ఆయా ఆలయాలకు వెళ్లి దేవుళ్లను వేడుకుంటానని తెలిపారు. రైతుల సమక్షంలో రుణమాఫీపై చర్చకు రావాలని.. పూర్తిగా రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే దేనికైనా రెడీ అంటూ పేర్కొన్నారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని..రేవంత్‌రెడ్డి మాట తప్పంది నిజం కాదా అంటూ హరీష్‌రావు పేర్కొన్నారు.ఇదిలాఉంటే.. సిద్ధిపేటలో ఫ్లెక్సీ వార్ ఉద్రిక్తతకు దారితీసింది.. మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిద్ధిపేటలో అర్థరాత్రి కాంగ్రెస్ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా.. బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అనంతరం ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు.

## పోడు పట్టాల సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయం

అడవి బిడ్డలున్న చోటే అడవులు భద్రంగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించాలని కోరారు. ఏజెన్సీ ఏరియాలో రహదారుల నిర్మాణానికి, విద్యుత్ లైన్లను, మౌలిక వసతుల కల్పనకు, కేంద్ర నిబంధనలు ఆటకంగా మారాయని, అడవులను కాపాడుకుంటూనే ఆదివాసి గిరిజనుల అభివృద్ధిని ఆకాంక్షించేలా నిబంధనలను సడలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెండింగ్ పోడు దరఖాస్తులను క్లియర్ చేసేలా విధివిధానాలు ఖరారు చేశారు. కలెక్టర్ నేతృత్వంలో అటవి శాఖ, గిరిజన శాఖ స్థానిక ప్రజలు తో అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కమిటీల సిఫార్సులకు అనుగుణంగా కొత్తగా పోడు పట్టాలు మంజూరు చేయనున్నారు.

# 71,109 మంది రైతులకు రుణమాఫీ

31న 19,420 మంది రైతులకు 182.44 కోట్ల రూపాయలు, మూడో విడత ఆగస్టు 15న 12,792 మంది రైతులకు 162.47 కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ ఆ సొమ్ము వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. వివిధ సాంకేతిక, తదితర కారణాలతో పలువురు రైతుల అకౌంట్లలో డబ్బు జమకాలేదు.

**ప్రతిబంధకాలుగా మారిన మార్గదర్శకాలు :**

ప్రభుత్వం రుణమాఫీని వర్తింపజేయడానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకున్నది. దశాబ్దకాలంగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేయలేదు. పదేళ్ల క్రితం ఇచ్చిన కార్డుల్లో ఉమ్మడి కుటుంబాలుగా ఉన్నవారు ఎందరో విడిపోయి వేరు కాపురాలు పెట్టి భూమిని పంచుకొని వ్యవసాయ చేస్తూ జీవిస్తున్నారు. వారు వేర్వేరుగా పంట రుణాలు తీసుకున్నా ప్రభుత్వం విధించిన నిబంధనతో ఒక కుటుంబంలో రెండు లక్షల వరకు మాత్రమే రుణమాఫీ వర్తించింది. దీంతో మరొకరికి లబ్దిపొందే అవకాశం లేకుండా పోయింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద లబ్ధి పొందుతున్న వారికే రుణమాఫీ వర్తించిందని, ఇన్‌కంటాక్సు చెల్లించే వారికి, ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు రుణమాఫీ వర్తించలేదని అంటున్నారు. రుణాలు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ పెరిగి రెండు లక్షలకు మించాయని, అలాంటి వారి పేర్లు బ్యాంకు అధికారులు మాఫీకి పంపించలేదని, దీంతో తాము నష్టపోయామని రైతులు అంటున్నారు. 2018 డిసెంబరు 12న లేదా ఆ తర్వాత మంజూరైన, రెన్యూవల్ అయిన రుణాలకు, 2023 డిసెంబరు 9నాటికి రైతులు బకాయి ఉన్న అసలు, వడ్డీ మాఫీకి అర్హత ఉంటుందని మార్గదర్శకాల్లో ఉంది. వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేయించుకోలేని వారు రెండు లక్షలకు మించి బకాయిపడడంతో వారు కూడా లబ్ధి పొందని పరిస్థితి ఏర్పడింది.

**రుణమాఫీ కాని వారి కోసం స్పెషల్ డ్రైవ్**

అన్ని అర్హతలుండి రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రైతులందరికీ న్యాయం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపింది. రేషన్‌కార్డు లేక, ఆధార్‌కార్డులో తప్పులుండడంతో బ్యాంకు అనుసంధానం కాక, పట్టాదారు పాసుపుస్తకం అందక, వడ్డీ లెక్కల్లో తేడాల కారణంగా రుణమాఫీ పొందలేదని విమర్శలు వస్తున్నాయి. అలాంటి రైతులు వ్యవసాయాధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. మండల వ్యవసాయాధికారులు ఇంటింటికి తిరిగి ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకొని మండలాలవారీగా ఫిర్యాదుల సంఖ్య, ఇతర వివరాలను ప్రతిరోజు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించింది. రైతు కుటుంబం నిర్ధారించిన వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. శనివారం మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్ నిర్వహించిన తనిఖీల్లో భాగంగా మియాపూర్ మెట్రో స్టేషన్ యూటర్న్ వద్ద వ్యతిరేక దిశలో వెళ్తున్న వాహనదారులను అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని 26 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై మియాపూర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. దీనిపై మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణాన్ని కొనసాగించాలని చెప్పారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, సుభాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యల పై మంత్రి శ్రీధర్ బాబును కలసిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుని తమ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి చర్చించినట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయాలని, వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల ను పునరుద్ధరించాలని, ముంపు ప్రాంతాలను దృష్టి లో పెట్టుకొని ప్రథమ ప్రాధాన్యత గా పనులను చేపట్టాలని, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయ లోపం వలన పనులు సరిగ్గా జరుగట్లేదని, అధికారుల సమన్వయ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని , అన్ని విభాగాల అధికారులతో ఒక సమన్వయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ గారు మంత్రి గారిని కోరడం జరిగినది. చెరువుల అభివృద్ధి , పార్కుల అభివృద్ధి, డ్రైనేజి, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పన కై దృష్టి పెట్టాలని, అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన చెరువుల సుందరికరణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, నిధులు మంజూరు చేస్తానని, త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని, ప్రతి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రిని కలసిన వారిలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి లు ఉన్నారు.

## గోపనపల్లి తండా లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో కలిసితో పర్యటించి అక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర మంచి నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి గోపనపల్లి తండా లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్, డిఈ విసాలాక్షి, ఏఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్, మన్నే రమేష్, రాజు, నరసింహ, సురేష్ శంకర్, విష్ణు, కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్షికుంట చెరువు సుజల జలంతో అపురూప దృశ్యకావ్యం...ఎమ్మెల్యే గాంధీ




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని రాజేంద్రరెడ్డి నగర్ భక్షికుంట చెరువును విజయవంతంగా పునరుద్ధరించినట్లు ఇంటలిజెంట్ టాలెంట్ ఎక్స్ పిరియెన్స్ లో అంతర్జాతీయ అగ్రగామి ఐన ఫెనామ్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో సరస్సుల పునర్జీవన చొరవను చేపట్టిన మొదటి సంస్థ అని ఈ నేపధ్యంలో ఈ ప్రాజెక్ట్ ఫెనామ్ కార్పొరేట్ సామజిక బాధ్యత కార్యక్రమాలకు ముల స్తంభంగా నిలిచింది పర్యావరణ సుస్థిరత్వంలో ఫెనావ్ు కొత్త ప్రమాణాలను నెలకొల్పింది లెక్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని వ్యవహరించే ఆనంద్ మల్లిగవాడ్ భాగస్వామ్యంతో భక్షికుంట చెరువును పర్యావరణ సమతుల్య నీటి వనరుగా మార్చడానికి ఫెనామ్ నాయకత్వం వహించింది.భక్షికుంట చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిదులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లేక్స్ అదనపు కమీషనర్ శివ కుమార్ నాయుడు కిల్లు, ఫెనామ్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మహే బైరెడ్డి, ఫెనోమ్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ హరి బైరెడ్డి,లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మురికి కూపంలాంటి చెరువులను స్వచ్ఛమైన చెరువులుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పేర్కొన్నారు. సమాజ హితంకోసం ఫెనోమ్ పీపుల్ ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని అభినందించారు బక్షికుంట సరస్సు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. "లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని వ్యవహరించే ఆనంద్ మల్లిగవాడ్‌తో భాగస్వామ్యంతో, బక్షి కుంట సరస్సును అభివృద్ధి చెందుతున్న, పర్యావరణ సమతుల్య నీటి వనరుగా మార్చడానికి ఫెనామ్ నాయకత్వం వహించింది అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.మంజుల రాఘునాథ్ రెడ్డిలి మాట్లాడుతూ ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని చందానగర్ లో మేము పాలన అందిస్తున్న ప్రాంతం లోని భక్షికుంట సరస్సును అభివృద్ధి చేస్తున్న ఫీనామ్ సంస్థకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు మరియు ఫెనామ్ సాహ్ వ్వవ స్థాపకుడు సీఈఓ మహి బైరెడ్డి మాట్లాడుతూ ఫెనామ్ విస్తృత మిషన్ గురించి మేం వ్యాపారా లక్ష్యాలను అధిగమించేలా శాశ్వత ప్రాభవాన్ని చూపేందుకు ఫెనామ్ లో ప్రయత్నిస్తున్నాం అని అన్నారు.ఫెనామ్ సాహ్ వ్యవస్థాపకుడు సిఓఓ హరి బైరెడ్డిలి మాట్లాడుతూ మా దృష్టి సాంకేతికతలో విన్నూత్నతకు మించి విస్తరించిందని ఇది సుస్థిరతను ముందుకు తీసుకెళ్లడాన్ని కూడా కలిగి ఉంటుందని భక్షికుంట సరస్సును పునరుద్ధరించటం ద్వారా ప్రపంచ ప్రజల సామూహిక శ్రేయస్సుకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ఇతరులను ప్రేరేపించాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ ఐటి సంస్థ ప్రతినిధులు రాము ,చైతన్య, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాసరి గోపి, ఓ. వెంకటేష్, సందీప్ , రఘుపతి , నరేందర్ బల్లా, దీక్షిత్ రెడ్డి, యశ్వంత్, వరలక్ష్మి, భవాని కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో ఘనంగా రక్ష బంధన్ వేడుకలు





దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ ఆధ్వర్యంలో. దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో విద్యార్థులు శనివారం రక్ష బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఇరువురు ఒకరి చేతిలోకి ఒకరు రక్ష బంధం కట్టుకొని రాఖి అన్న చెల్లెలు. అక్క తమ్ముళ్ల బంధానికి ప్రత్యేక . సోదరులు శ్రేయస్సు కోసం వారి రక్షణ కోసం తోబుట్టువుల కంటే రక్షాబంధన్ రాఖీ అంటే రక్షణ ఇచ్చే బంధం అని అర్థం. సోదరుడు సుఖంగా ఉండాలని సోదరి కట్టేది రక్షబంధన్. ఈ రక్ష బంధన్ కుల మతాలకు అతీతమైనది . ప్రాంతాలకు అతీతమైనది. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని నీకు నేను రక్ష నాకు నువ్వు రక్ష అని చెప్పి రక్షాబంధన్ అని కొనియాడారు . ఈ సందర్భంగా. పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న . ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు

# దుబ్బ రాజశేఖర్ గౌడ్ కు ఘనంగా సన్మానం చేసిన బిజెపి పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కాసాని సత్తయ్య ఆధ్వర్యంలో, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుబ్బ రాజశేఖర్ గౌడ్ నియమితులైన సందర్భంగా శనివారం బిజెపి పార్టీ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ కు సన్మానం నిర్వహించారు , ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య మాట్లాడుతూ, దుబ్బ రాజశేఖర్ గౌడ్ బూత్ స్థాయి కార్యకర్త నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి గా భాద్యతలు స్వీకరించరు ఇలా కష్టపడి పని చేసే గుర్తించే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలియచేశారు ,ఈ కార్యక్రమం లో, పెద్దగౌని రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్, బీజేపీ నాయకులు భాస్కర్, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్వేష్, తదితరులు ,ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 17: తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకను పురస్కరించుకొని ముందస్తుగా రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వెంపటిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ గారు మాట్లాడుతూవిద్యార్థులకురాఖీ పౌర్ణమి పండగ విశిష్టత గురించి తెలియజేసి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని ప్రజలందరిలో సోదర సోదరీ భావాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ పండగ నిర్వహిస్తున్నామని నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొం దిస్తున్నామని..అలాగే కనుమరుగవుతున్న అనుబంధాలు పటిష్టంగా, పదిలంగా కాపాడుకుంటూ సమాజంలో అందరూ కలిసిమెలిసి బతకాలని మరియు చిన్నప్పటినుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు తెలుపుతూ విద్యాబోధన జరపడం తమ విధానమన్నారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్ ,శీలోజు రమాదేవి,అబ్బగాని మంజుల లు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో కష్టపడి రాణించాలి

- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ ,బెల్టు టై బహుమతుల ప్రధానం
- రిటైర్డ్ టీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరిగంటి సత్యనారాయణ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 17: ఆగస్టు 15 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ టై బెల్ట్ తోపాటు ఆట పాటల్లో గెలుపొందిన విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల విలువగల వస్తువులను బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ బొంకూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాదరక్షలు, బెల్ట్, టై పంపిణీ....

- పేద మధ్యతరగతి విద్యార్థులకు అండగా ఉంటాం...
- విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా రాణించాలి...



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు అందరూ నిరుపేదలే.. పిల్లలను బడికి పంపించడం కూడా



తల్లిదండ్రులకు భారమే.. తల్లిదండ్రులు భారంగా భావించకుండా ఉండటానికి బడికి వచ్చే పిల్లలకు ప్రభుత్వం భోజనం, దుస్తులు, పుస్తకాలతో పాటు అనేక వసతులు కూడా కల్పిస్తోంది.... పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా నిలవాలనే సంకల్పంతో తమవంతు సాయంగా రాపోలు వెంకటేశ్వర్లు,రాపోలు సుదర్శన్, స్వాతి లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక, పాఠశాల, ఉర్దూ పాఠశాలకు చెందిన సుమారు 750 మందికి విద్యార్థులకు సుమారు రూ. 3లక్షల విలువ కలిగిన కాళ్లకు షూస్, నడుముకు బెల్ట్, మెడలో టై లను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారని, విద్యార్థులకు ఆంగ్లంలో విద్యాభోదన, అదనపు తరగతి గదుల నిర్మాణం, నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, నోటు పుస్తకాల పంపిణీ, కంప్యూటర్, డిజిటల్ క్లాస్ రూమ్ విద్యాభోదనలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు ప్రపంచంతో పోటీ పడుతున్నారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాలలో అవసమైతే విద్యావాలంటీర్లను ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ...సర్కారు బడుల్లో చదివేది పేద విద్యార్థులే కాబట్టి వారికి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు సర్కారు బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పేదల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సర్కారు బడిలోని పిల్లల విద్యను ప్రోత్సహించడానికి షూస్, బెల్ట్, టై పంపిణీ చేస్తున్న దాతలు రాపోలు వెంకటేశ్వర్లు,రాపోలు సుదర్శన్, స్వాతి లకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి,జావీద్ ఖాన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, శంకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2 నెలలుగా జీతాలు రక ఇబ్బంది పడుతున్న కార్మికులు



ఘట్కేసర్ ఆగస్టు 17 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటైజర్, పేషెంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైచంద్ర, ఘట్కేసర్ మండలం సిపిఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఈ ఆసుపత్రిలో దాదాపు 25 మంది పైగా కార్మికులు, ఈ ఆస్పత్రిని నమ్ముకొని 20 సంవత్సరాల నుండి, రోగులకు సేవ చేసుకుంటు, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎన్నో సేవలందించిన, సిబ్బందికి 2 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా కాలం గడుపుతున్న కాంట్రాక్టర్ సాయి సెక్యూరిటీ అధికారులు, ఈఎస్ఐ పిఎఫ్ గురించి వివరణ ఇవ్వకుండా పబ్బం కడుపుతున్నారని, ఇదే కాకుండా ఈఎస్ఐ, పీఎఫ్ విధి విధానాలపై, ఏఐటీయూసీ మెడికల్ కార్మికుల యూనియన్ తరపు నుండి వినతి పత్రం ఆసుపత్రి సూపర్డెంట్ కు అందజేస్తున్నామని. వెంటనే కార్మికులకు సాయి సెక్యూరిటీ అధికారులు, జీతభత్యాలు చెల్లించాలని మరియు ఈఎస్ఐ, పిఎఫ్ పై వివరణ ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వర్కర్ వాటా 12 శాతం, మేనేజ్మెంట్ 13 శాతం మొత్తం 25 శాతం, పిఎఫ్ ఖాతాలో మేనేజ్మెంట్ వేయడం లేదని. పలుమార్లు కాంట్రాక్టర్ కు తెలియజేసిన వారు పట్టించుకోవడం లేదు. లేబర్ యాక్ట్ ప్రకారం, వచ్చేనెల ఒకటో తారీకు నుండి, మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సానిటైజర్, పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ కార్మికులు విధులను బహిష్కరించి, ఆందోళనల చేపడుతామని, దేనికి వేనకాడమని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి జైచంద్ర, ఘట్కేసర్ మండల్ సిపిఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్, శానిటైజర్, పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# పంగా ఎల్లమ్మ కుటుంబానికి పెయింటింగ్ కార్మికులు ఆర్థిక సాయం అందజేత



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెయింటింగ్ పనిచేసే కార్మికుడు  పంగ యాకన్న వారి తల్లి పంగ ఎల్లమ్మ గత వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది . శనివారం  విషయం తెలుసుకున్న తోటి పెయింటింగ్ కార్మికుల  తరపున 3500 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అందజేసిన వారిలో పెయింటింగ్ మండల అధ్యక్షుడు ఉప్పుల సందీప్. ప్రచార కార్యదర్శి ఇక్కుర్తి సురేష్, సలహాదారులు రాపాక పరశురాములు, దండు ప్రశాంత్, తదితరులు, పాల్గొన్నారు

# మాదిగ జర్నలిస్టుల ఫోరం కరపత్రం ఆవిష్కరణ




నాగారం నమస్తే హైదరాబాద్:(ఆగస్టు17) ఈనెల 21న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు దున్నపోతుల లక్ష్మణ్, అందే జానీ ప్రసాద్,మండల నాయకులు దేవరకొండ నవీన్,గుండ్ల తిరుపతి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో హిందూ సంఘాలు నిర్వహించిన బంద్  సంపూర్ణం..







నమస్తే హైదరాబాద్ :  బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రోజున శంకర్పల్లి లో బంద్ నిర్వహించడం జరిగింది. శంకర్పల్లి పట్టణంలోని రామాలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ధర్మ ధ్వజం ఆవిష్కరించారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరగడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాజకీయ పరిణామాలను ఆసరాగా చేసుకుని దోపిడి, దొంగతనాలు, మహిళలపై అగ్రైత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే జోక్యం చేసుకొని హిందువులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా హిందూ సంఘాలు మాట్లాడుతూ భారత దేశం మహాత్మా గాంధీ పుట్టిన గడ్డ అని మహాత్మా గాంధీ అంటే ప్రపంచం మొత్తంలో అహింస వాది అని అందరికీ తెలిసిన విషయమని తెలిపారు. అందుకుగాను మహాత్మా గాంధీ జన్మించినటువంటి ఈ గడ్డపైనే భగత్ సింగ్ లాంటి వీరులు కూడా జన్మించారని కానీ మేము మహాత్మా గాంధీ బాటలో నడవవలసి వస్తుందని తెలిపా రు. ఇతర దేశాలు మా హిందువులపై దాడులు చేస్తే మాకు భగత్ సింగ్ బాట కూడా తెలుసు అని హిందూ సంఘాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఇందు సోదరులందరికీ 14వ వార్డులో గల వీరాంజనేయ స్వామి ఆలయంలో జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, శంకర్పల్లి మండలం మరియు మున్సిపాలిటీలో ఉన్నటువంటి  హిందూ సంఘాలు అన్ని పాల్గొని బంద్ ని విజయవంతం చేశారు.

# కాసం పావని తల్లిదండ్రులను పరామర్శించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్...



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 17) నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో మొన్న రాత్రి చిన్నారి కాసం పావని తండ్రి కాసం సోమయ్య గారి పై దాడి ఘటనలో కూతురు పావని మృతి చెందడంతో శనివారం వారి నివాసానికి వెళ్లి చిన్నారి పావని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు



డా.గాదరి కిషోర్ కుమార్అన్నారు. వారి వెంట ఎంఎల్సీ కోటిరెడ్డి , మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ , ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్ , చిరుమర్తి లింగయ్య , రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా  మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు పెరిగిపోయాయని రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా నిస్తేజమైపోయిందనీకాసం సోమయ్య కుటుంబంపై దాడి చేయడం హేయమైన చర్య అనిరాజకీయాలకు సంబంధంలేని వ్యక్తిపై కర్రలు, రాడ్లతో దాడి చేయడం బాధాకరం. కాంగ్రెస్ నాయకుల అనుమతులతోనే కేసులు, దాడులు చేస్తున్నారుఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీసు వ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోయిందనీకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిరోజు హత్యలు, దాడులు చూస్తున్నామని రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందనీ
ఎక్కడ కూడా రాజకీయ కక్షలు, దాడులు చేయకుండా పదేళ్లు బీఆర్ఎస్ పాలన చేసిందనీ 8 నెలల కాంగ్రెస్ పాలనలో మళ్లీ చీకటి రోజులే వచ్చాయని దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుపోతే సహించేది లేదని, పోలీసు అధికారులు కాంగ్రెస్ నాయకుల దాడులపై చర్యలు తీసుకోకపోతే మళ్లీ రావణ కాష్ట అయితదని,నల్లగొండ జిల్లాలో ప్రజలకు తిరుగుబాటు తెలుసని,రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం, మాకు కొట్లాటలు కొత్తేమి కాదని కాసం సోమయ్యపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్ల పెల్లి ఉప్పలయ్య, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లట్లపల్లి శోభన్ బాబు,  అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్,  మాజీ సర్పంచ్ యారాల నరసింహారెడ్డి, కూర వెంకన్న, మంచినీళ్ల మహేందర్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు  పడిశాల పెద్ద లింగయ్య, సంపటి అశోక్, తంగళ్ళపల్లి సతీష్ ,గైగుల్లా అంజయ్య, ఉప్పలయ్య, గంగయ్య, ఎల్లయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మోమిత హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి – నీలిమ ఆసుపత్రి సీఈఓ నీలిమ




ఘట్కేసర్,ఆగస్టు  17(నమస్తే  హైదరాబాద్  )ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ వెంకటాపూర్ గ్రామ పరిధిలోని నీలిమ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్ %ఁ% నీలిమ హాస్పిటల్స్,మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థినులు బ్యానర్ తో ర్యాలీ నిర్వహించి కొవ్వత్తులు సంఘీభావం తెలిపారు. కోలకత్తాలోని ఆర్ జి కె ఏ ఆర్  మెడికల్ కాలేజీలో ఊపిరితిత్తుల విభాగంలో పీజీ చదువుతున్న ట్రైనీ డాక్టర్ మోమితను అతి దారుణంగా



హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని నీలిమ హాస్పిటల్స్ సీఈఓ నీలిమ డిమాండ్ చేశారు.నీలిమ మాట్లాడుతూ నిత్యం ప్రజల ఆరోగ్యం వారి బాగుకై పాటు పడుతున్న వైద్యులు, వైద్య సిబ్బందిపై ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న కిరాతకులపై కఠిన చట్టాలను అమలు పరచాలని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. వైద్యులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వాలు చట్టాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన  చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలనీ కోరారు.
ఈ సందర్భంగా హాస్పిటల్ ముందు కొవ్వొత్తులు వెలిగించి బాధితురాలికి  ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి,వైద్య సిబ్బంది, నీలిమ మెడికల్ కాలేజ్ విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు...

# డాక్టర్ పై జరిగిన అఘాయిత్యాన్ని ఖండించిన ఆత్మకూర్ గ్రామీణ సుశ్రుత వైద్యులు





నమస్తే హైదరాబాద్ :  మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ  వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన అంబటి రాజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ  పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్యశాలలో జూనియర్ వైద్యురాలు పైన జరిగిన అత్యాచార  , హత్య ఘటనను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మకూరు మండలం తరుపున చనిపోయిన జూనియర్ డాక్టర్ కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు . నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు . వైద్యులకు రక్షణ లేకపోతే ప్రజల ప్రాణాలను ఎట్లా కాపాడాలని అన్నారు . ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న జూనియర్ వైద్యురాలిపై కామాంధులు అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేయడం సభ్య సమాజం  సిగ్గుపడాల్సిన విషయమన్నారు . సమస్య ఏ రాష్ట్రం అయిన అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు , కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి  నిందితులకు వేసే శిక్ష ఇలాంటి పనులు చేసే వారికి గుణపాఠం వచ్చేలా శిక్ష వేయాలని కోరారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుతో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ నిందితులకు శిక్ష పడేదాక కలిసే పోరాటం చేస్తామని అన్నారు . భవిష్యత్తు లో వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తేవాలని కేంద్రాన్ని కోరారు .

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..